"అంకుల్ అంటే మామ గూడా అవవచ్చు గదా !"

"పెడర్థాలు తీయకు. కామానికి దారుణంగా బలై పోతున్న కూతుర్ని కిటికీలో నుండి చూసింది. తల వూచల కేసి బద్దలు కొట్టుకుంది.... ఆ మర్నాడుదయం ఏం జరిగిందో తెలుసా...."

"బంగారు తీగె అపుజ కిర్పనాయిలు పోసుకుని నిప్పంటించుకుని మసిబొగ్గయింది.... ఆ తర్వాత వనజమ్మ కేం జరిగిందో తెలుసా.... చెప్పు...."

"........... "

"ఎందుకా మౌనం. కన్నకూతురి శవాన్ని చూసి వనజమ్మ పిచ్చెత్తిపోయింది; యిదే అదననుకొని ఆమె ఆస్థిని కాజేశాడు..."

"ఏం చేస్తాం ఎవరి సొమ్ము ఎవరికి ప్రాప్తమో "

"నిజమే! యిది వాలక, మునిసిపాలిటీ విధులలో వాటాలూ, ఎంత మంది లేడీ టీచర్లను ట్రాన్సుఫర్లు చేస్తానని బెదిరించి అనుభవించాడో...."

"అది అతని తప్పు కాదు. బలహీనత వాళ్ళలో వుంది. కాదంటావా ?...."

"ఎంతకాల మిలా ఆత్మద్రోహం చేసుకుంటూ వాదిస్తావ్...."

"వాదించడానికి వోపిక లేదు. చూడొక్కసారి. కూటికి గతిలేని విరుపేద. తనకు దొరికిన చిన్న అవకాశాన్ని ఆసరా చేసుకుని ఎంతవాడయ్యాడో.... ఏం చేసి గొప్పవాడయ్యాడని కాదు! ఎంత గొప్పగా బ్రతుకుతున్నాడనేది ఈ యుగసంధిలో కావల్సింది. చూశావా, ఈ మేడ మూడంతస్తుల భవనం. మొజాయిక్ ఫ్లోరింగ్, పాలరాళ్ళతో తయారు చేయబడిన బాత్ రూమ్స్! ఖరీదయిన విదేశీ ఫర్నిచరు, విదేశీ పెయింటింగ్స్, ఖరీదైన టెలిఫోన్సు చూశావా. ఆ పూజామందిరం. మన పురాణాలలో వుండే దేవతలు, ఇప్పుడు భూమ్మీద దేవుని అవతారాలని చెప్పుకుని చెలామణి అవుతున్న దేవుళ్ళు అందర్నీ ఆ గదిలో వుంచి సుమధుర పరిమళాలతో ముంచెత్తి పూజించేవాడు "

"నిజమే! మీ కోటి చేసిన పాపాలకు ఏ ఒక్క దేవుడు కోపం తెచ్చుకోలేదు. వాళ్ళను గూడా లంచగాళ్ళను చేసేశాడు .... అవునా...."

"కాదు. కర్మణ్యేవాధికారస్తే...."

"వద్దులే ఆ శ్లోకం. నీలాంటిదే పిడుక్కీ బియ్యానికీ వొకటే మంత్రం వల్లించిందట .. "

"సరేలే ... యింకా చూడు యివన్నిట్టి ఉండే గదులు. ఆ కోడళ్ళ మెడలు చూడు విరిగిపోతంత బంగారు ఆభరణాలతో.... వాళ్ళ గదులుచూశావా ప్రతీ కొడుకు గదీ ఒక విదేశీ మద్యాల బార్, ఖరీదయిన టేప్‌రికార్డర్లు .... ఇంకా బయటికి రా.... అక్కడ చూడు.... ట్రాక్టర్లు రెండు, కార్లు రెండు.... చూడు

